# మారిన జాతకం

-టి. గౌరీశంకర్

మా ప్రసాద్ పెళ్ళి! వాడు నాకు వరుసకి తమ్ముడౌతాడు. మేమంతా ఎంతో సంతోషంగా వున్నాం! ఎంచేతంటే చేతిని అందకుండా పాడై పోతాడనుకున్నవాడు! అందడమే కాకుండా అందరికీ ఉపయోగ పడుతున్నాడు.

ప్రసాద్ వాళ్ళు బాగావున్నవాళ్ళే అని చెప్పాలి. చిన్నప్పటినుండి అతి గారాబంగా పెంచిన ఫలితమేమో వాడికి సినిమా, సిగరెట్లు, హోటల్లే కాకుండా వయసు పెరిగినకొద్దీ వ్యభిచారం, బార్లు పేకాట, రేసుల్లాంటివ్యసనాలు కూడా అలవడ్డాయి.

వాళ్ళ అమ్మా నాన్నలు ఎప్పుడు బాధపడుతుండేవాళ్ళు! ఇంటికి పెద్దవాడు, వంశోద్ధారకుడు ఇలా చెడిపోతోంటే ఇక మాకు గతేమిటంటూ మా పిన్ని ఎన్నోసార్లు చెమ్మగిలిన కళ్ళను చీరచెంగుతో ఒత్తుకోవటం నేను చాలాసార్లు చూశాను.

"వద్దుబాబు! మావాడు ఎలాగో పాడైపోయాడు! వాడి సహవాసం చేస్తే మీకూడా వాడిబుద్ధులు అలవడవచ్చు," అంటూ వాళ్ళనాన్న మాతో అనేవాడు.

అయన మాటలకి నాకప్పుడప్పుడు నవ్వొచ్చేది? మనిషిలో బాగు పడాలి అని ఆలోచనే వుండాలికాని ఎటువంటి చెడుస్నేహమైనా మనల్ని పాడుచేయలేదు. పైగా మనలోని మంచిగుణం వాళ్ళపై బడి కొంతవరకు వాళ్ళైనా మారితే మారవచ్చునని నా అభిప్రాయం! వీటిని చూసి నలుపు తనకంటుకుంటుందని భయపడి చంద్రుడు ఉదయించడం మానేస్తాడా! పైగా తెల్లని వెన్నెలను కురిపించి దాని నలుపును తొలగిస్తాడు.

వున్నట్టుండి హఠాత్తుగా ప్రసాద్ మారిపోతాడు. వ్యసనాలు అన్నింటిని వదిలి పెట్టాడు! ఏ దేవతలు కరుణించారో, బుద్ధిమంతుడిలా ఇంటిపట్టునే వుంటున్నాడు. వీడిలోని మార్పుకు ఏమిటి కారణమా అని ఆశ్చర్యపడ్డారు బాబాయి పిన్నిలు. ఆకారణమేమిటో నాకు తెలుసునని వాళ్ళకు తెలీదు.

ఇక వాడికి పెళ్ళి చేసి, ఒక ఇంటివాణ్ణి చేస్తే బరువు బాధ్యతలు తెలిసొస్తాయని తలపోసారు పెద్దవాళ్ళు

సంబంధం కుదిరింది! అమ్మాయి అప్సరసలా అందంగా లేకపోయినా కురూపి మాత్రం కాదు! బి. ఎ ప్యాసైంది. సెక్రటేరియట్‌లో క్లార్క్‌గా పని స్తోంది. డబ్బులేని పేదవాళ్ళైనా పరువు ప్రతిష్ఠ, ఆత్మాభిమానం పుష్కలంగా వున్నవాళ్ళు. అమ్మాయి పేరు లక్ష్మి సాక్షాత్తు లక్ష్మీదేవియే తమ ఇంట్లో అడుగుపెడుతుందని భావించింది మాపిన్ని! పెళ్ళిఘనంగా జరక్కపోయినా గౌరవంగా జరిగింది.

పెళ్ళిలో కాస్త గొడవ జరిగింది లెండి? ఇస్తానన్న కట్నం తాలూకు డబ్బు పెళ్ళికూతురు తండ్రి సమయానికి సర్దుబాటుకాలేక అందివ్వలేక పోయాడు! అదే వాళ్ళు చేసిన అపరాధం.

ఆనాడు శోభనం! ఇవ్వవలసిన డబ్బు ఇస్తేనేగాని శోభనం జరిపించడానికి వీల్లేదంటాడు ప్రసాద్ తండ్రి! కొద్దిరోజులాగితే పువ్వుల్లో పెట్టి ముట్టచెబుతామంటాడు లక్ష్మి తండ్రి! ఎలాగైతేనేం చివరికి శోభనం జరిగిపోయింది పాపం! ఆ తెల్లారుఝామునుండే ప్రసాద్‌కు బాగా జ్వరం తగులుకుంది మళ్ళీ పదిహేనురోజుల దాకా వాడు మనిషి కాలేకపోయాడు. యీ పదిహేనురోజుల మధ్య వాళ్ళ ఇంట్లో చాలా మార్పులు జరిగాయి!

ఆ అమ్మాయి ఆ ఇంట్లో కాలుపెట్టడంతోనే—మామగారు అంటె ప్రసాద్ తండ్రి ఉద్యోగంలో నుండి రిటైరయ్యారు. ఆడపడుచు (ప్రసాద్ అక్కయ్య)కి పుట్టిన బిడ్డపురిటిలోనే పోయింది ప్రసాద్ తమ్ముడు ఆ సంవత్సరం ఫెయిల్ అయ్యాడు! అదివరకు ఇల్లుతాకట్టు వుందో ఏమో అప్పుల వాళ్ళు జప్తి చేస్తామంటూ వచ్చి కూర్చున్నారు—ఇక చూడండి ఆఇంట్లోని వాళ్ళే కాకుండా ఆ వీధిలోని వాళ్ళంతా పిల్ల నష్టజాతకురాలని, ముదనష్టమునని, దరిద్రపు మొహం, శనిపాదమంటూ నానా రకాల వ్యాఖ్యానాలు చేశారు ఆ అమ్మాయి ఆఫీసుకు బయలుదేరినప్పుడు పక్కనున్న 'అమ్మలక్కలంతా గుమ్మిగూడి మొగుడు మంచాన పడివుంటె టింగురంగయంటు ఊరేగక, ఆ ఉద్యోగం వెలగబెట్టకపోతే ఏమ్మా అవ్వ అంటూ బుగ్గలు దగ్గర వదేలా నొక్కుకున్నారు!

యిలాంటి మాటలు చెవినపడినప్పుడల్లా పాపం! లక్ష్మి మనస్సు చివుక్కుమనేది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేవరకు అన్నిపనులు చేసేది. వంటచేసి అందరికి వడ్డించి తనుభోజనంచేసి ఆఫీసుకెళ్ళి తిరిగి సాయంత్రం అలసివచ్చి మళ్ళీ గిలకలా రాత్రిదాకాపని

లక్ష్మి ప్రసాద్‌చేత పరీక్షలు కటించి మెల్లి మెల్లిగా ఒక్కట్టు పైకెక్కిస్తు ఎలాగైతేనేం వాడిచేత బి.ఏ. ప్యాస్ చేయించింది.

ఇప్పుడు ప్రసాద్ మామూలు మనిషైపోయాడు. మంచిగా బ్రతకాలని నిర్ణయించుకున్నాడు చెడు అలవాట్లన్నీ ఒదులుకున్నాడు మొదట్లో భార్యఅంటె శారీరక సుఖాన్ని అందించి, సపర్యలుచేసే ఒక యంత్రమనుకున్నాడు. కాని ఇప్పుడు భార్యఅంటె తలలో సగభాగమని. అనురాగం పంచియిచ్చే దేవతయని తెలుసుకున్నాడు. అందుకే ఆమె మాట అంటే అతనికి వేదవాక్కు అయిపోయింది.

ఇది చూసిన లక్ష్మి అత్తగారు "అమ్మో...అమ్మో... మొగుడ్ని కొంగున ముడేసుకుంది! మా మాటని ఖాతరు చెయ్యకుండా చేస్తోంది అని అపోహపడ సాగింది

సంస్కారం తెలిసిన లక్ష్మి చిందరవందరగావున్న ఇంటిని ఒకకొలిక్కి తీసుకురావాలని, శాంతిని నెలకొల్పాలని ఎంతగానో తాపత్రయపడేది వాళ్ళు అనేమాటలు అంతగా పట్టించుకోలేదు. రోజులు గడుస్తున్న కొద్ది ప్రసాద్ వాళ్ళ తలిదండ్రులకు కోడలు లక్ష్మిఅంటె కంటకంలా తయారయింది. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. ఏమిటి చెప్మా జులాయిగా తిరిగేవాణ్ణి బాగుచేసి బిఏ ప్యాస్ చేయించింది, కుటుంబాన్ని చక్కదిద్దుతున్న బుద్ధిమంతురాలైన కోడలు దొరికిందని సంతోషించక ఏమిటీ రుసరుసలు, విసవిసలు' నాకేం అర్థం కాలేదు! మామగారు వయసు చెల్లి ఉద్యోగంలోంచి రిటైర్డ్ అయిపోవడం యీ అమ్మాయి నేరమా? అదివరకెన్నోసార్లు యీ సారికాన్పు కష్టం, ఆపరేషన్ చేయించుకోమని డాక్టర్లు చెప్పినా వినకుండా ఐదుగురు పిల్లల తరువాత మళ్ళీ కనడానికి సిద్ధమైన ఆడపడుచు బిడ్డను పోగొట్టుకోవడం యీ అమ్మాయి నేరమా? ఏడాది మొత్తంలో ఏ ఒక్క నాడైనా పుస్తకం పట్టుకొని శ్రద్ధగా చదవకుండా ఫెయిల్ అయితే అదీ యీ అమ్మాయి నేరమా? మనవాడు అదివరకు తిరిగిన అడ్డమైన తిరుగుళ్ళకి ఒళ్ళు గుల్లయై ఆనాడు జ్వరంవ_ అది యీ అమ్మాయి నేరమా? గారాబు బిడ్డ అడిగినప్పుడల్లా డబ్బు అందించి, జల్సాలకు ఉడాయించి, చివరికిఆస్తి అప్పుల్లో చిక్కుకుని. అవతల వాళ్ళు ఒత్తిడి చేస్తే అది యీ అమ్మాయి నేరమా? అసలు ఆపడు ఆ అమ్మాయి పెళ్ళిఅయి, ఆ ఇంట్లో అడుగుపెట్టకుండా వుంటె యివన్నీ జరక్కుండా ఆగేవా? ఏమీటో వెర్రినమ్మకాలు, వెర్రి మనుషులు! నవ్వినె నాపచేను పండదా? యీనాడు యింతలేసి మాటలంటున్న వాళ్ళే రేపు ఆఅమ్మాయిని అభినందించె రోజు రాదా?

తమకొడుకు తమ చెప్పు చేతలో వుండటం లేదని వాడకి మరో పెళ్ళిచేసి లక్ష్మిని వదలించు కోవాలనుకున్నారు.

ప్ర ద్ ఊళ్ళోలేని సమయాన లక్ష్మిని ట్నం ఇవ్వలేదన్న వంకతో ఇం ంచి వెళ్ళగొట్టి, డబ్బు తీసుకొ నే తిరిగి రానిస్తామన్నారు

ప్రసాద్ వచ్చాక, జరిగినది తెలుసుకుని ఎంతగానో కుమిలిపోయాడు తనను మనిషిగా మలిచిన ఆ దేవతను అలా నిర్దాక్షిణ్యంగ వెళ్ళగొట్టి నందుకు, తలిదండ్రులను నిందించాడు.

తన చీకటి జీవితంలో వెలుగులా ప్రవేశించిన లక్ష్మి నిష్క్రమణతో అతనికి చీకటి మిగిలిపోయింది మళ్ళీ మొదటి వ్యసనాలకు లోనయ్యాడు!

ఆనాడు బాధ అంటె ఏమిటో తెలియక మధువుకు అలవాటు పడ్డ ప్రసాథ్ యీనాడు బాధని మర్చిపోవడానికి మధువు నాశ్రయించాడు.

మా బాబాయి పిన్నిలు కథ అడ్డం తిరిగినందుకు, తాము చేసిన తప్పుకు ఎంతగానో నొచ్చుకున్నారు! వారికప్పుడు ఏం చేయాలో పాలుపోలేదు! ప్రసాద్ బాధఏమిటో అర్థం చేసుకున్న నేను మా నాన్నగారిచేత బాబాయికి సలహా యిప్పించాను! తిరిగి లక్ష్మిని ఇంటికి తీసుకువస్తే వాడు బాగుపడతాడని మొదట్లో వాళ్ళు బెట్టు చేసిన చివరికి ఒప్పుకున్నారు! కట్నం మాట దేవుడెరుగు ముందు కాపురం బాగుంటె చాలు అనుకుని బుద్ధి తెచ్చుకుని లక్ష్మిని తిరిగి ఇంటికి తీసుకొచ్చారు!

(తరువాయి 21వ పుటలో)

# మారిన జాతకం

[8వ పుట నుండి]

లక్ష్మీ! నన్నసలు మనిషిగా ఎందుకు మార్చావు? మార్చి ఎందుకలా విడిచి పోయావు! డగ్గుత్తికతో అడిగాడు ప్రసాద్.

లక్ష్మి మౌనంగా వుండిపోయింది!

ఆనాడు నీ చెంపదెబ్బతో నా కళ్ళు తెరుచుకున్నాయి!

లక్ష్మి విస్తుపోయింది "ఏమిటండీ మీరేం మాట్లాడుతున్నారో తెలిసే మాట్లాడుతున్నారా?!"

"నేను అన్నీ తెలిసే మాట్లాడుతున్నాను లక్ష్మీ... తెలియందల్లా నీకే" లక్ష్మి ఇంకా ఆశ్చర్యం నుంచి కోలుకోలేదు!

ఆనాడు గుర్తుందా సెక్రటేరియట్ బస్‌స్టాప్ దగ్గిర పట్టపగలే నేను తాగిన మైకంలో నీ చేయి పట్టుకోబోయాను నువ్వు విదిలించుకుని నా చెంపమీద కొట్టావు అదే నాలోని మార్పుకు కారణం ఆనాటి నుండే ఎలాగైనా నిన్ను జీవితంలో పొందాలని ఎంతగానో ప్రయత్నించాను! మా పెదనాన్న మా అన్నయ్యల సహాయంతో నీ గురించి వాకబు చేయించి, పరోక్షంగా మీ పెద్దలతో సంప్రదింపులు జరిపించి మా వాళ్ళకు తెలీకుండా, వాళ్ళుగానే సంబంధం కుదిర్చినట్లు చేసి చివరికి నిన్ను పొందాను! అంటూ మార్పు గురించి చెప్పాడు!

భర్త చెపుతుంటే లక్ష్మికి ఆనాటి సంఘటన కళ్ళ ముందు రీలులా కదిలింది! తలదించుకుని "నన్ను క్షమించండి!" అంది!

"నోనో! నువ్వే నన్ను క్షమించాలి" అన్నాడు ప్రసాద్.

అంతలో ప్రసాద్ చెల్లెలు, తమ్ముడు పోట్లాడుకోవటం వారి సంభాషణకు అంతరాయం కలిగించింది!

"ఏమిట్రా అది" అవతల హాల్లో వున్న వాళ్ళ నుద్దేశించి కేకేశాడు ప్రసాద్!

"చూడన్నయ్యా! యివ్వాళ లాటరీ ఫలితాలొచ్చాయి చూసుకొని ఇస్తానంటే పేపర్ ఇవ్వట్లేదు!"

"నేను కూడా చూసుకోవాలి మా నాన్నగారు నా పేరిట కూడా ఒక టికెట్ కొన్నారు!" అంటూ చిరిగిపోయిన పేపరు పట్టుకొని ఇద్దరు ప్రసాద్ గదిలోకొచ్చారు! లాటరీ అనగానే ప్రసాద్‌కు ఆరోజు తన తండ్రి తన పేరిట కూడా ఒక టిక్కెట్టు కొంటానంటే వద్దని తరువాత ఎవ్వరికీ తెలీకుండా లక్ష్మి పేర ఒక టిక్కెట్టు కొన్నాడు! అది గుర్తొచ్చి గబగబా లేచి వెళ్ళి ట్రాయర్ సొరుగులోంచి టిక్కెట్ తీసి చూశాడు!

"నిజంగా మా కోడలు లక్ష్మీదేవి" అంటూ అత్తగారు కోడల్ని కావలించుకుంది.

"నిజమేనమ్మా! ఇన్నాళ్ళు తెలీకపోయిందేమో అన్నాం! అవన్నీ మర్చిపో" అన్నాడు మామగారు!

"వదిన అదృష్టవంతురాలు లా! అందుకే లక్ష రూపాయలు కొట్టేసింది" ప్రసాద్ చెల్లెలు, తమ్ముడు ఒకరికొకరు చెప్పుకున్నట్టు అనుకున్నారు!

★ ★ ★



NOTICE

IN THE COURT OF THE Ist Assistant JUDGE SECUNDERABAD

E. P. 172 of 1971

Between:-

P. Ramesh Babu
Plaintiff/Decree-Holder

And

R. Rajamma and another
Defendants/Judgment Debtors

In the above E. P., the house described in the Schedule hereto will be sold in Public Auction by Court in the Court Premises at 11-00 A. M. 13-6-73. The terms and conditions of sale can be had from the Nazir of the above Court. The intending bidders may bid at the said Auction and purchase the said house.

SCHEDULE

House bearing Municipal Nos. 1-3-914, 915 and 916, situate at Kavadiguda Hyderabad, bounded on the,

North: House,
South by: House No. 1-3-913
West by: Road, and
East by: House.

P. V. Krishna Murthy,
&
J. Narayana,
Advocates for Decree-Holder